నమస్తే తెలంగాణ

# హైదరాబాద్

హైదరాబాద్ - మేడ్చల్

I | హైదరాబాద్, మంగళవారం 1 ఏప్రిల్ 2025 | HYDERABAD




సైదాబాద్, మార్చి 31: వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు మైనారిటీల హక్కులను హరించే ప్రమాదముందని పలువురు ముస్లింలు ఆందోళన వ్యక్తం చేశారు. సైదాబాద్ ఉజాల-షా ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్థనల సందర్భంగా ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలకు హాజరయ్యారు. అనంతరం బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈద్గా సమీపంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. పలువురు ఇస్లాం మత పెద్దలతో బిల్లుకు వ్యతిరేకంగా వారం రోజులుగా నగరవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



సెంట్రల్ యూనివర్సిటీలో వేల ఏండ్ల నాటి (మష్‌రూం రాక్స్) రాతిశిలాజ సంపద



హెచ్‌సీయూలోని భూముల్లో పరుచుకున్న పచ్చదనం



సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో పచ్చదనాన్ని తొలగించి చదును చేస్తున్న దృశ్యం


# వైవిధ్యనేలపై ఇనుపబూట్ల చప్పుళ్లు

- బుల్డోజర్లను ఎగదోసి కల్లోలిత ప్రాంతంగా మార్చుతున్న సర్కారు
- విద్యార్థి లోకానికి తోడైన పౌర సమాజం
- పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణపై పోరు..

సిటీబ్యూరో, మార్చి 31 (నమస్తే తెలంగాణ): పచ్చని వాతావరణం. పక్షుల కిలకిలరావాలు, వన్యప్రాణులు సంచారం. లక్షలాది మొక్కలు, అంతకు మించిన అరుదైన రాతిశిలాజ సంపదకు నిలయమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఇప్పుడు రణరంగంగా మారింది. నిండుగా ఉండే జీవావరణాన్ని నిర్వీర్యం చేసేలా, వందల ఎకరాల భూములను కాజేసేందుకు కాంగ్రెస్ సర్కారు ఇనుప బూట్లతో అడుగులు వేస్తోంది. పుస్తకాలతో కుస్తీ పడుతూ.. సాయంసంధ్య వేళలో ప్రకృతి నిలయమైన వర్సిటీ ప్రాంగణంలో సేద తీరే విద్యార్థులను.. జైలు బాట పట్టిస్తున్నది. తమ వర్సిటీ భూములను ముట్టుకోవద్దంటూ శాంతియుతంగా చేస్తున్న నిరసనలను.. ఉక్కు పాదంతో అణగదొక్కుతున్న రేవంత్ రెడ్డి సర్కారు వందల ఎకరాల భూములను కాజేసే క్రమంలో లాఠీలను ఝళిపిస్తోంది. బయటి వ్యక్తులు అడుగు పెట్టలేని విద్యారణ్యంలోకి బుల్డోజర్లను ఎగదోసి కల్లోలిత ప్రాంతంగా మార్చేసి విద్యార్థుల నెత్తురు మరకలతో, వన్యప్రాణుల అర్తనాదాలతో, జీవన్మరణ పోరాటాలతో యుద్ధభీతి కలిగిస్తోంది. ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న వర్సిటీ పరిసరాల్లో భీతి గొల్పే కార్యకలాపాలతో ప్రభుత్వం చేస్తున్న దమనకాండ.. ఇప్పుడు యావత్ ప్రజానీకాన్ని కదలిస్తోంది. కేవలం విద్యార్థులు, టీజీఐఐసీకి మధ్యే నెలకొన్న ఘర్షణలో పౌరసమాజం పాలు పంచుకొంటోంది. ప్రభుత్వం సృష్టిస్తున్న యుద్ధవాతావరణాన్ని నిలువరించేలా గళం విప్పుతోంది. సామాజిక మాధ్యమాలు, ప్రజా వేదికలపై తోచిన విధంగా వర్సిటీ భూములను కాపాడుకునేలా పోరాడుతూనే ఉన్నారు. చివరకు శాంతియుత నిరసనలు కాగా, అహింసపూరితంగా మారడంతో... ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న దాష్టీకాన్ని అడ్డుకునేలా ప్రజా సంఘాలు, పర్యావరణ వినాశనం, వన్యప్రాణుల పరిరక్షణపై ప్రకృతి ప్రేమికులు సైతం కదం తొక్కుతున్నారు. ఇలా ప్రశాంతమైన వాతావరణంలో రేవంత్ సర్కారు తుఫాను భీతిగొల్పోతుంది.

### ముక్తకంఠంతో ఖండిస్తున్న పౌర సమాజం

హెచ్‌సీయూ భగ్గుమంటోంది.. కొన్నేళ్లుగా చాలా సైలెంట్ ఉన్న వర్సిటీలో రేవంత్‌రెడ్డి సర్కార్ దింపిన బుల్డోజర్లతో అట్టుడుకుతున్నది. 400 ఎకరాలు ప్రభుత్వానివేనని పేర్కొంటూ అమ్ముకునే ప్రక్రియకు ప్రజాపాలన సర్కారు శ్రీకారం చుట్టింది. విద్యార్థి లోకం సెంటు భూమిని కూడా వదలుకోమని, హెచ్‌సీయూకే (మిగతా IVవ పేజీలో)



సెంట్రల్ యూనివర్సిటీని ఆనుకొని ఉన్న భూముల్లోని చెరువులో సేదతీరుతున్న పక్షులు

## లోపలికి వస్తే కేసులు పెడుతాం

### విద్యార్థులను బెదిరిస్తున్న పోలీసులు.. ఇద్దరు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

### క్యాంపస్ వద్ద భారీగా బలగాల మోహరింపు.. హెచ్‌సీయూ వద్ద టెన్షన్ టెన్షన్

సిటీబ్యూరో, మార్చి 31 (నమస్తే తెలంగాణ)/గచ్చిబౌలి: హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీని పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. క్యాంపస్ లోపల, బయట పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించారు. లోపలికి ఎవరినీ అనుమతించడం లేదు. విద్యుర్థులు సైతం వెళ్లకుండా అడ్డుకోవడంతో పోలీసులు, విద్యార్థులకు వాగ్వాదం, తోపులాట జరిగింది. లోపలికి వచ్చినా, పనులు అడ్డుకున్నా కేసులు పెట్టి జైలుకు పంపుతామంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి దాదాపు 50కిపైగా ఇటాచీలు, బుల్డోజర్లు, జేసీబీలను రప్పించి ఫోకస్ లైట్ల మధ్య పెద్ద ఎత్తున చెట్లను నరికివేసి, భూమి చదును పనుల్లో వేగం పెంచారు. విషయం తెలుసుకున్న విద్యార్థులు సోమవారం ఉదయం నుంచే ఆందోళనకు దిగారు. రాత్రి సమయంలో క్యాంపస్‌లోని ఖాళీ స్థలంలో ఉన్న చెట్లను నరకడంతో ఆ చెట్లమధ్య ఆవాసం ఉన్న నెమళ్లు, జింకల వంటి జీవరాసులు అరుపులతో పరుగులు తీస్తున్నాయని విద్యార్థులు పేర్కొన్నారు. 400ఎకరాల స్థలం ప్రభుత్వానిదే అయితే ధైర్యంగా పని దినాల్లో, పగలు సమయంలో కాకుండా సెలవు దినాలు, అర్ధరాత్రుల్లో ఎందుకు పనులు చేయాల్సి వస్తోందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా క్యాంపస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన తెలపడంతో పోలీసులు అడ్డుకున్నారు.

### బలగాల మోహరింపుతో భయానక పరిస్థితులు..

పోలీసు బలగాలతో క్యాంపస్ ఖాకీ వనంగా మారింది. స్థలాన్ని స్వాధీనం చేసుకునే క్రమంలో ప్రభుత్వం చేపట్టిన పనులను విద్యార్థులు అడ్డుకుంటుండడంతో బలగాలను మోహరించారు. స్థానిక పోలీసులతో పాటు ఎస్వోటీ, తెలంగాణ స్పెషల్ పోలీస్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్‌తో పాటు అదనపు బలగాలను సైతం మోహరించారు. ఏకంగా టెంట్లు వేసి మరీ పోలీసు క్యాంప్‌లను (మిగతా IVవ పేజీలో)

## హెచ్‌సీయూలో అరుదైన మష్‌రూం రాక్స్

### ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో మాయంకానున్న శిలా సంపద

### 1997లో నేను తీసిన మష్‌రూం రాక్స్ ఫొటో చూడండి

### నమస్తే తెలంగాణతో ఎన్విరాన్‌మెంటల్ అండ్ పిక్టోరియల్ ఫొటోగ్రాఫర్ కొమ్మిడి విశ్వేందర్ రెడ్డి



సిటీబ్యూరో, మార్చి 31 (నమస్తే తెలంగాణ): హెచ్‌సీయూ భూములను కాపాడుకునేందుకు విద్యార్థులు చేస్తున్న యుద్ధానికి తమ మద్ధతు ఎప్పుడూ ఉంటుందని ఎన్విరాన్మెంటల్ అండ్ పిక్టోరియల్ ఫొటోగ్రాఫర్ కొమ్మిడి విశ్వేందర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని భూములు, పక్షులు, జంతువులు, అరుదైన కొండలను రక్షించుకోవాల్సిన ప్రాధాన్యంపై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. హెచ్‌సీయూలో కొన్ని రోజులుగా అక్కడి అరుదైన సంపదను ఫొటో ఎగ్జిబిషన్ చేసి అవగాహన కల్పించామని పేర్కొన్నారు. పోలీసులు తమ ఎగ్జిబిషన్‌ను నిలిపివేశారని, నిర్వహించిన వారిని సైతం అరెస్ట్ చేశారని వాపోయారు. ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాల కోసం భూముల వేలం దుర్మార్గమైన ఆలోచనని విమర్శించారు. హెచ్‌సీయూ బయోడైవర్సిటీ ప్రమాదంలో పడుతుందని, ముఖ్యంగా అరుదైన మష్‌రూం రాక్ ఉందన్నారు. ఈ రాతిశిలను 1997లో తాను ఫొటో తీసినట్టు పేర్కొన్నారు. 400 ఎకరాల్లో విస్తరించిన బయోడైవర్సిటీ ప్రాంతాన్ని రక్షించుకోవడం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరూ విద్యార్థుల ఉద్యమానికి మద్ధతు పలకాలని కోరారు. తాము ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు లేఖలు రాసినట్టు వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సైతం లేఖ ద్వారా తెలియజేశామని చెప్పారు. పోలీసులు విద్యార్థులను అమానుషంగా కొట్టడం, అమ్మాయిలని కూడా చూడకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి ఆ పేరుకు వ్యతిరేకంగా కార్యకలాపాలు చేపట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని భూములను రక్షించాలని డిమాండ్ చేశారు.

## విశ్వవిద్యాలయ భూములతో రియల్ ఎస్టేటా?

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములతో రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ చేయడం దారుణం. నగరంలో బయోడైవర్సిటీకి ప్రధాన కేంద్రంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నిలుస్తున్నది. అక్కడ నెమళ్లు, లేళ్లు, కుందేళ్లు ఏ సమయంలోనైనా కనిపిస్తుంటాయి. ఆ 400 ఎకరాలు రియల్ ఎస్టేట్ మాఫియా కు కట్టబెడితే అక్కడి పర్యావరణ సంపద మొత్తం కనుమరుగైపోయే ప్రమాదముంది. ప్రాథమికంగా విద్యాసంస్థలకు కేటాయించిన భూమిని ప్రభుత్వాలు తిరిగి తీసుకోవడం సరికాదు. భావితరాలకు విద్యావ్యవస్థతో పాటు పరిశోధనలను అందించే సంస్థలను నీరుగార్చడం సరికాదు.



ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు
ఉస్మానియా యూనివర్సిటీ

గతంలో ప్రభుత్వాలు అన్ని ఆలోచించి ఉన్నత విద్యా సంస్థలకు భూ కేటాయింపుల చేశాయి. దానిని తిరగతోడి, ఆ భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని రియల్ ఎస్టేట్ రంగానికి కట్టపెట్టాలనుకోవడం దుర్మార్గం. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఆలోచించి వర్సిటీ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలి. అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వం ఇతర ప్రాంతాల్లో భూములు సేకరించాలి. దేశాన్ని కొల్లగొట్టాలంటే విద్యా సంస్థలను మూసివేయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయంలో ఉన్న జీవ వైవిధ్యాన్ని దెబ్బతీయడం దారుణం. పర్యావరణ సమతుల్యంతో మానవజాతి వినాశనానికి మార్గాలు ఏర్పడుతాయి. ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి భూములు లాక్కొనే నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలి.

## సైబర్ మోసం.. మనశ్శాంతి దూరం

### ఆన్‌లైన్ మాయగాళ్ల వలలో పడి బాధితుల ఇళ్లల్లో కలహాలు

మానసిక ఒత్తిడితో ఆసుపత్రి పాలు..

ఫిర్యాదు ఆలస్యమైతే సొమ్ము రికవరీ కష్టమే: పోలీసులు

వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేయాలి




IIలో

## వెల్‌నెస్ సెంటర్ల మాయాజాలం

ఖరీదైన మందులు తెప్పించి బయట విక్రయిస్తున్నట్లు ఆరోపణలు

విధులకురాని ఉద్యోగుల వేతనాలు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ఖాతాలో!

గతేడాదిలో రూ.19.19 కోట్లు ఖర్చు చూపిన వైనం IVలో






## ఆస్తిపన్ను వసూళ్లలో లక్ష్యం దాటి కలెక్షన్లు

### రూ.2012.36 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకున్న బల్దియా

సిటీబ్యూరో, మార్చి 31 (నమస్తే తెలంగాణ): జీహెచ్‌ఎంసీ ప్రధాన ఆర్థిక వనరైన ఆస్తిపన్ను వసూళ్లలో లక్ష్యాన్ని అధిగమించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2వేల కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకోగా, సోమవారం సాయంత్రం ఆరు గంటల వరకు రూ.2012.36 కోట్ల ఆదాయం వచ్చినట్లు కమిషనర్ ఇలంబర్తి ప్రకటనలో పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ చరిత్రలోనే మొదటి సారి 14 లక్షల మందికి పైగా పన్నులు చెల్లించడం ద్వారా ఆదాయం రూ.2వేల కోట్లు దాటిందని తెలిపారు. కాగా గత నెల 7వ తేదీన బకాయిదారులకు వన్ టైం సెటిల్‌మెంట్ స్కీంను ప్రభుత్వం అవకాశం కల్పించగా.. ఓటీఎస్ రూపంలో రూ.465 కోట్ల వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా చివరి ఒక్కరోజే రూ.115 కోట్ల పన్ను వసూలైందని అధికారులు చెప్పారు. అదనపు కమిషనర్ అనురాగ్ జయంత్, చీఫ్ వ్యాల్యుయేషన్ అధికారి (సీవీఓ) కులకర్ణి, జోనల్, డిప్యూటీ కమిషనర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లను కమిషనర్ అభినందించారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.1917 కోట్ల మేర ఆస్తిపన్ను వసూలైంది. అర్ధరాత్రి 11 గంటల వరకు చెల్లింపులకు సమయం ఉందని, మంగళవారం ఆస్తి పన్ను వసూళ్ల లెక్కను సమగ్రంగా వివరించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## మాకు రైతు భరోసా ఇవ్వరా?



### ఔటర్ రింగు రోడ్డుకు ఆనుకుని ఉన్న గ్రామాల రైతుల ఆవేదన

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇప్పటి వరకు రైతు భరోసా ఇచ్చింది రూ.6 కోట్లే

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చింది రైతుబంధు రూ.33 కోట్లు IVలో

## ఓఆర్‌ఆర్‌పై టోల్ మోత

### నేటి నుంచి అమల్లోకి రానున్న కొత్త చార్జీలు

### కిలోమీటర్‌కు రూ. 2-15 వరకు పెంపు

సిటీబ్యూరో, మార్చి 31(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ అవుటర్ రింగు రోడ్డుపై నేటి నుంచి కొత్త టోల్ చార్జీలు అమలులోకి రానున్నాయి. టోల్ చార్జీలను ఏటా పెంచుకునే క్రమంలో నిర్వహణ సంస్థ ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌వే ఒక ప్రకటనలో పేర్కొంది. 158 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓఆర్‌ఆర్‌పై 21 ఇంటర్‌చేంజ్ వద్ద ఐఆర్‌బీ టోల్ చార్జీలను వసూలు చేస్తోంది. ఈ క్రమంలో ఏటా టోల్ పెంచుకునే క్రమంలో నిర్వహణ సంస్థ కొత్త చార్జీలను అందుబాటులోకి తీసుకువచ్చింది. వీటిని ఏప్రిల్ 1 నుంచి వసూలు చేయనుండగా.. కారు నుంచి మొదలుకొని భారీ వాహనాల వరకు కిలోమీటర్‌కు రూ. 2 నుంచి రూ.15.78 చొప్పున అదనంగా వసూలు చేయనుంది. పెరిగిన ధరలపై ఇప్పటికే ప్రకటన విడుదల చేయగా దీంతో మంత్లీ, డైలీ (మిగతా IVవ పేజీలో)

